RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 233 | పేజీలు : 08 | బుధవారం | 02-09-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

**హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..**

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు



**హైదరాబాద్ పల్స్,డెస్క్**

హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## పర్యావరణహితంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకుందాం

**ఉత్సవ కమిటీకి పొన్నం విజ్ఞప్తి**



- గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష
- మట్టి వినాయక విగ్రహాలే వాడి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి
- హాజరైన డీజీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

హైదరాబాద్ నగరంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని వెల్లడించారు. భక్తులంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## అభాండాలు వేయడం సరికాదు



- ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు: బండి సంజయ్
- తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్
- ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య
- క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్

- సింగిల్ బెంచ్ ఉత్తర్వులను తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్
- హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు
- వివాదాస్పద భూమిలో జోక్యం చేసుకోవద్దని ఆదేశం




**హైదరాబాద్ పల్స్,డెస్క్**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించాలంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన భూమిలో హైడ్రా జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ తదుపరి

## ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తాం

- ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- దాదాపు 4 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా చివరిదశలో ఉందని వెల్లడి
- ఆర్టీసీ స్థలాలు ప్రభుత్వానికి ఇస్తే తప్పేంటని ప్రశ్న




**హైదరాబాద్ పల్స్,డెస్క్**

జీఎస్ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని, దాదాపు 4 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా చివరిదశలో ఉందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు పెద్దపీట వేసిందని ఆదిశగా రవాణా సంస్థలో మరిన్ని మార్పులు తెస్తున్నామన్నారు. త్వరలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నమని వివరించారు. నిత్యం 65 లక్షల మందికిపైగా ఆర్టీసీ సేవలు సద్వినియోగం

## తొలగింపు కాదు.. రాజీనామానే

**కొండా సురేఖ విషయంలో అధిష్ఠానం నిర్ణయం!**

- మంత్రి కొండా సురేఖతో రాజీనామా చేయించేందుకే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు
- ఢిల్లీలో సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ భేటీ
- క్రమశిక్షణ ఉల్లంఘనపై చర్యలు తప్పవని అధిష్ఠానానికి సీఎం నివేదిక
- వివరణ ఇచ్చేందుకు ఢిల్లీకి చేరుకున్న మంత్రి కొండా సురేఖ
- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రస్తుతానికి అస్పష్టత



## నీట్ నిరసనకారులకు ఊరట

- FIR లు రద్దు చేసిన సుప్రీంకోర్టు
- కేంద్రం హామీల నేపథ్యంలో సీజేపీ కీలక నిర్ణయం
- సెప్టెంబర్ 5 ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్ పల్స్,డెస్క్**

నీట్ ఆందోళనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జులై 20 నుంచి 25 మధ్య దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయడానికి ఉన్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. అంతేకాదు

# నీట్ నిరసనకారులకు ఊరట

మొదటి పేజీ రువాయి

బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబర్ 5న చేపట్టదలచిన ఆందోళనను విరమించుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ హాజరయ్యారు. కేంద్రం ప్రభుత్వం ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయడానికి అంగీకరించిన నేపథ్యంలో తాము సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసు విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా తన వాదనలు వినిపించారు. దేశవ్యాప్తంగా జులై 20- 25 మధ్య నీట్ నిరసనకారులపై నమోదు అయిన అన్ని ఎఫ్ఐఆర్‌లను మూసివేయడానికి సుప్రీంకోర్టుకు ఉన్న అధికారాలను ఉపయోగించాలని కోరారు. నీట్ నిరసనకారులకు, సీజేపీ నాయకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే నీట్ పరీక్ష రద్దు తర్వాత బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని ధర్మాసనానికి తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసేందుకు 3 నెలల సమయం కావాలని మెహతా సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు.

మరోవైపు నీట్ పేపర్ లీక్ పై నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని కోరుతూ బిహార్?, బంగాల్?, మహారాష్ట్ర, అసోం రాష్ట్రాలు కూడా సుప్రీంను ఆశ్రయించాయి. ఆందోళనలను విరమించుకుంటే, కేసులను ఉపసంహరించుకుంటామని జులై 25న సీజేపీకి కేంద్రం ఇచ్చిన హామీనే ఈ రాష్ట్రాలు కూడా ప్రస్తావించాయి.

కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు

కేంద్రం విజ్ఞప్తి మేరకు నీట్ పరీక్ష నిరసనకారుల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన విద్యార్థులపై దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్?ఐఆర్?లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆర్టికల్ 142 ప్రకారం తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగిస్తూ సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే తీవ్రమైన నేరచరిత్ర ఉన్న వారిపై మాత్రం కేసుల నమోదుకు సుప్రీంకోర్టు కేంద్రం, ఢిల్లీ పోలీసులకు అనుమతి ఇచ్చింది. మొత్తం 2,873 మందిపై కొత్తగా ఎఫ్ఐఆర్‌ల నమోదుకు అనుమతి మంజూరు చేసింది. అంతేకాదు మూడు నెలల్లోగా బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్రానికి స్పష్టంచేసింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరుపక్షాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, అన్ని సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవచ్చని వ్యాఖ్యానించింది. నిష్పక్షపాతంగా చర్చించలేనంత సంక్లిష్టమైన అంశం ఈ ప్రపంచంలో ఏదీ లేదని పేర్కొంది. దీనితో ఇరుపక్షాలు శత్రువుల్లా కాకుండా చాలా నిర్మాణాత్మకంగా వ్యవహరించాయని తుషార్ మెహతా అత్యున్నత ధర్మాసనానికి తెలిపారు.

# తొలగింపు కాదు.. రాజీనామానే

మొదటి పేజీ రువాయి

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించడం కంటే, గౌరవప్రదంగా రాజీనామా చేయించడానికే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ అంశంపై పార్టీలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఢిల్లీలో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు.పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్న నేతలపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి, పార్టీకి నష్టం వాటిల్లుతుందని సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి నివేదించినట్లు తెలిసింది. కొండా సురేఖ, చిన్నారెడ్డిల వ్యవహారశైలిపై, అలాగే మంత్రుల పనితీరుపై ఆయన ఒక నివేదికను అందజేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అధిష్ఠానం పిలుపు మేరకు మంత్రి కొండా సురేఖ సైతం ఢిల్లీకి చేరుకున్నారు. భవిష్యత్తుపై భరోసా ఇచ్చి, ఆమెతో రాజీనామా చేయించేందుకే ఢిల్లీకి పిలిపించారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.మరోవైపు, కేసీ వేణుగోపాల్ ఈ అంశంపై పలువురు ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌లతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ సంప్రదింపులు పూర్తయ్యాకే కొండా సురేఖపై తుది నిర్ణయం వెలువడనుంది.ఈ పరిణామాల మధ్య మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అయితే సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున, అధిష్ఠానం ప్రస్తుతం సురేఖ అంశంపైనే దృష్టి సారించిందని, పునర్వ్యవస్థీకరణపై తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి తాను ఇచ్చిన నివేదికలో కఠిన చర్యలు సిఫార్సు చేశానని, అధిష్ఠానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్

మొదటి పేజీ రువాయి

విచారణను హైకోర్టు నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. శాంతాశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్?పై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రంగనాథ్ అప్పీలు దాఖలు చేశారు.

హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుంటోంది

రంగనాథ్ తరపున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. హైడ్రా నిబంధనల మేరకే నడుచుకుందని వాదించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ నిర్వహించి స్వల్ప వ్యవధిలోనే సింగిల్ బెంచ్ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీ అనుభవిస్తున్న భూమి విషయంలో వివాదం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కాపాడటానికే హైడ్రా ఏర్పాటైందని, అతి పురాతనమైన, చారిత్రక నేపథ్యం ఉన్న కొండ రాళ్లను తొలగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు అక్కడికి వెళ్లారన్నారు. ఈ భూమికి సంబంధించి ప్రస్తుతం సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశామని రంగనాథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ భూమి వద్దకు వెళితే అరెస్ట్ చేయాలంటూ ఆర్మీ బ్రిగేడియర్‌కు లేఖ రాయాలని రిజిస్ట్రీ జనరల్‌ను సింగిల్ బెంచ్ ఆదేశించారని, ఈ ఉత్తర్వులు అసంబద్ధంగా ఉన్నాయని కోర్టులో వాదనలు వినిపించారు.

ప్రభుత్వ భూమి అని హైడ్రా ఎలా నిర్ధారిస్తుంది

ఆ భూమి వివాదాస్పదంగా ఉన్నప్పుడు, హైడ్రా అధికారులు ఎందుకు కూల్చివేశారని రంగనాథ్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎవరైనా చట్టప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఆ భూమి శాంతాశ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీకి చెందుతుందని కోర్టు ఉత్తర్వులున్నప్పుడు, ప్రభుత్వ భూమి అని హైడ్రా ఎలా నిర్ధారిస్తుందని హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ హైడ్రా వ్యవహరించిందని, పోలీసులను వెంట పెట్టుకొని శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీలో ఉన్న నిర్మాణాలను తొలగించిందన్నారు. జియో సెన్సింగ్ సర్వే ప్రకారం ఆ భూమి ప్రభుత్వానిదేనని రంగనాథ్ తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు రంగనాథ్?ను తప్పించాలంటూ సింగిల్ బెంచు ఇచ్చిన ఉత్తర్వులను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.

అసలు ఈ కేసులో ఏం జరిగిందంటే?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామం సర్వే నం.1, 2లోని 40 ఎకరాల భూమిలో ఆగస్టు 17న హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని సవాలు చేస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ న్యాయస్థానంలో కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేసింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలంటూ సీఎస్‌కు హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను విచ్చలవిడిగా ధిక్కరించడంతో పాటు, పదేపదే ఉల్లంఘించే అధికారి చట్టబద్ధపాలనను ప్రమాదంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని ఏవీ రంగనాథ్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాంటి వ్యక్తి ఆ పదవిలో కొనసాగరాదని హెచ్చరించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారులపై కఠిన శిక్షలకు సిఫార్సు చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని గతంలో విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

మొదటి పేజీ రువాయి

అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.



# అభాండాలు వేయడం సరికాదు

మొదటి పేజీ రువాయి

శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ప్రతి ఏటా ఎంపీ లాడ్స్ కోటాను పెంచాలని ఎంపీలంతా విజ్ఞప్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి ఏకపక్ష నివేదికలు ఇవ్వడం అన్యాయమని సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు నుంచి కలెక్టర్ల ఆమోదం, పనుల అమలు వరకు అనేక దశలు ఉంటాయని... ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

# పర్యావరణహితంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకుందాం

మొదటి పేజీ రువాయి

భాగ్యనగరంలో సెప్టెంబర్ 14 నుంచి 25 వరకు జరగనున్న గణేశ్ ఉత్సవాలపై జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మండపాల వద్ద శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఎల్‌నినో పరిస్థితులు తొలగి వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ వినాయక మండపాల్లో పూజలు నిర్వహించాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం తరఫున సూచించినట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. న్యాయస్థానాల తీర్పులకు గౌరవిస్తూనే వినాయక ఉత్సవాలు నిర్వహిస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియంత్రణ లేకుండా ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భక్తులకు మొక్కలు పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరినట్లు చెప్పారు.

ఆరు దశల్లో బందోబస్తు

గణేశ్ ఉత్సవాలకు సంబంధించి ఆరు విడతలుగా బందోబస్తు ఏర్పాట్లు చేయాల్సి ఉందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వినాయక ఆగమన్ నుంచి నిమజ్జనం వరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ కమిషనర్‌పై అధిక భారం పడే అవకాశం ఉండటంతో బందోబస్తుకు సంబంధించి రీడిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డీజేలు పెట్టకూడదని గతేడాది నుంచి చెబుతున్నామని, దీనికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. నగరంలో గతేడాది నిమజ్జనాల రోజు 30 శాతం రద్దీ పెరిగిందన్నారు. ఖైరతాబాద్ గణేశ్‌కు సంబంధించి కూడా సమన్వయం చాలా అవసరమన్నారు. నిమజ్జనాలు అయ్యాక శాంతి భద్రతలు, క్లీనింగ్, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు భాగ్యనగర్ ఉత్సవ సమితి సహకరించాలని డీజీపీ సీవీ ఆనంద్ కోరారు.

మండపాల వద్ద తులసీ మొక్కల పంపిణీ

బాలాపూర్ నుంచి ఖైరతాబాద్ వరకు జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తుందని కమిషనర్ కర్ణన్ తెలిపారు. పోలీసు, ట్రాఫిక్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నామని చెప్పారు. 50 శాతం బడ్జెట్‌ను క్రేన్స్‌లపై వెచ్చిస్తామన్నారు. షిఫ్టుల వారీగా శానిటేషన్ వర్కర్స్ ఉంటారని వెల్లడించారు. మొబైల్ టాయిలెట్స్, ప్రొసీషన్స్ రూట్స్‌లో రహదారుల మరమ్మతులు, ట్రీ కట్టింగ్స్, క్రేన్స్, శానిటేషన్, క్లీనింగ్, నిమజ్జనం పాండ్స్, అన్ని చూసుకుంటున్నామన్నారు. మండపాల వద్ద ప్రసాదం రూపంలో తులసి వంటి మొక్కలు ఇచ్చేందుకు చూస్తున్నామని తెలిపారు.

# ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తాం

మొదటి పేజీ రువాయి

చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు తప్పకుండా ఇస్తాం

ఆర్టీసీ స్థలాలు ప్రభుత్వానికి ఇస్తే తప్పేంటని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఒక్కటనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి ఎన్నో వందల ఎకరాలు ఇచ్చిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు తప్పకుండా ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆర్డినరీ బస్సులు తగ్గలేదని, వెయ్యి రోజుల పాలనలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని అన్నారు. హైదరాబాద్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని వెల్లడించారు.

జీఎస్ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని, దాదాపు 4 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా చివరిదశలో ఉందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు పెద్దపీట వేసిందని ఆదిశగా రవాణా సంస్థలో మార్పులు తెస్తున్నామన్నారు. త్వరలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నమని వివరించారు. నిత్యం 65 లక్షల మందికిపైగా ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు తప్పకుండా ఇస్తాం

ఆర్టీసీ స్థలాలు ప్రభుత్వానికి ఇస్తే తప్పేంటని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఒక్కటనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి ఎన్నో వందల ఎకరాలు ఇచ్చిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలాలు తప్పకుండా ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆర్డినరీ బస్సులు తగ్గలేదని, వెయ్యి రోజుల పాలనలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని అన్నారు. హైదరాబాద్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని వెల్లడించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పోరుబాట**

**ప్రజలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోం**

**ప్రజా సమస్యలపై గ్రామస్థాయి నుంచి ఉద్యమం చేపడతాం**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్**




హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆలేరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం ఆలేరు పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ ఇకపై పోరుబాట పట్టనుందని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. "ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సిందే" అని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువత, పేదలు, వృద్ధులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైతే బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తారని తెలిపారు. "ప్రజల కోసం ప్రజల పక్షాన పోరాటం" అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే నన్నారు. ప్రజా సమస్యలపై ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ప్రభుత్వం ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని, వాటిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలి. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గంగుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్ , మాజీ సర్పంచ్ కోటగిరి పండరి, కొలనుపాక సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ, వెంకటేష్, నారి వీరస్వామి, బండ మహేందర్, మొరిగాడి శ్రీనివాస్ గౌడ్, దూడల శ్రీధర్ గౌడ్, బండ శ్రీనివాస్, ఐల సిద్దులు, పాల్గొన్నారు

# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులను వెంటనే విడుదల చేయాలి

**సర్పంచుల సమస్యలపై త్వరలో జేఏసీ పోరాటం**

**సర్పంచ్ ల ఫోరం జేఏసీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు జుకంటి అనిల్ కుమార్**



హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ ఫోరం జేఏసీ జిల్లా అధ్యక్షులు జుకంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సర్పంచుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సర్పంచుల జేఏసీ మండల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం జేఏసీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు జుకంటి అనిల్ కుమార్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీలు, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులపై విస్తృతంగా చర్చించారు. గ్రామపంచాయతీలకు రావాల్సిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ ప్రజల నుంచి వివిధ పన్నుల రూపంలో వసూలు చేసిన జనరల్ ఫండ్‌ను ఫ్రీజింగ్‌లో పెట్టడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ఫ్రీజింగ్ తొలగించి ఆ నిధులను గ్రామపంచాయతీలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలాంటి పక్షపాతం లేకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలకు సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందకపోవడం, విద్యుత్ వోల్టేజ్ సమస్యలు తదితర కారణాలతో సర్పంచులపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాలకు జేఏసీ కమిటీలను ఏర్పాటు చేసి, అనంతరం జిల్లా స్థాయి సభ నిర్వహించి గ్రామపంచాయతీలు, సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజపేట మండలనికి జేఏసీ అధ్యక్షుడిగా పల్లె సంతోష్ గౌడ్, యాదగిరిగుట్ట మండలానికి కౌడే మహేందర్, తుర్కపల్లి మండలానికి సీతరాజు, బొమ్మలరామారం మండలానికి గుడిమామిడి వెంకటేష్, గుండాల మండలానికి గడ్డమీది మహోదయ గౌడ్, ఆత్మకూర్ మండలానికి ఎర్ర సోమిరెడ్డి, మోటకొండూర్ మండలానికి బెల్లి మల్లేష్ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కూర వెంకటేష్, ఆయా మండలాల సర్పంచ్ ఫోరం జేఏసీ నాయకులు, ఆలేరు మండల సర్పంచులు ధూపాటి వెంకటేష్, పరిధి మమతా సంతోష్, నర్సయ్య, బేదరబోయిన యాకమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ సర్పంచ్‌నని ఇబ్బంది పెడుతున్నారు!

**మద్రి గ్రామ సర్పంచ్ వసంత అనిల్ ఆవేదన**

**గ్రామ అభివృద్ధికి సహకరించని ఉప సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**




హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, (కోహిర్): తాను దళిత మహిళ సర్పంచ్‌ను కావడంతోనే గ్రామ ఉప సర్పంచ్ తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మద్రి గ్రామ సర్పంచ్ వసంత అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కృషి చేస్తున్నప్పటికీ ఉప సర్పంచ్ సహకరించడం లేదని ఆరోపించారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులకు ఉప సర్పంచ్ సహకరించకపోవడంతో గత ఎనిమిది నెలలుగా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్నా సంబంధిత నోట్ ఫైళ్లపై ఉప సర్పంచ్ సంతకాలు చేయకుండా ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో గ్రామసభ నిర్వహించి పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్ సహకరించని పక్షంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానించినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు, వార్డు సభ్యులు అందరూ సహకరిస్తున్నప్పటికీ ఉప సర్పంచ్ మాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. ఇకపై కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ఉప సర్పంచ్ సహకరించని పక్షంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు సర్పంచ్ వసంత అనిల్ తెలిపారు.

# ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజీనామా

**వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటన**

**ఆసుపత్రి నిర్వహణ, క్రమశిక్షణపై ఆరోపణలు**

జహీరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):

జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ కె. కిరణ్ కుమార్ తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనను విధుల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంబంధిత ఉన్నతాధికారులకు లేఖ పంపినట్లు సమాచారం. ఇటీవల ఆసుపత్రిలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఇటీవల ఆసుపత్రిలో ప్రైవేటు వైద్యుడి ద్వారా వైద్య సేవలు నిర్వహించారనే ఆరోపణలు కూడా వినిపించాయి. అయితే ఆ వైద్యుడు ఆసుపత్రికి ఎవరి ఆహ్వానం లేదా విజ్ఞప్తి మేరకు వచ్చారనే అంశంపై ఇప్పటివరకు స్పష్టత రాలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.


**కొరవడిన సఖ్యత..?**

ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒక వైద్యుడు లేదా సిబ్బంది గైర్హాజరైన సందర్భాల్లో, ఇతరులు అదనపు విధులు నిర్వహించడంపై విభేదాలు తలెత్తుతున్నాయనే ప్రచారం ఉంది. దీంతో ఆసుపత్రి నిర్వహణలో తరచూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితులపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, రోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఆసుపత్రిలో క్రమశిక్షణ, సమన్వయం మెరుగుపడి ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.




# చందనగర్‌లో అక్రమ స్టెరాయిడ్ ఇంజక్షన్ల పట్టివేత

**రూ.96 వేల విలువైన 227 ఇంజక్షన్లు స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్**




చందనగర్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరిని చందనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 227 స్టెరాయిడ్ ఇంజక్షన్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 96,475 ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. చందనగర్‌లోని పీజేఆర్ స్టేడియం సమీపంలో హిమాచల్‌ప్రదేశ్ నుంచి అక్రమంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లు తీసుకువచ్చి విక్రయిస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న కార్టన్ బాక్సులో 10 మిల్లీలీటర్ల చొప్పున 227 ఇంజక్షన్ బాటిళ్ల గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో సారా సాయిరాం (39) వైద్య ప్రతినిధిగా, కుంచాల రవీందర్ (25) వ్యాయామశాల శిక్షకుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాయిరాం ఒక్కో ఇంజక్షన్‌ను రూ. 37కు కొనుగోలు చేసి రూ. 425కు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. రవీందర్ కూడా ఇంజక్షన్లను కొనుగోలు చేసి వ్యాయామశాలలకు వచ్చే వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. స్టెరాయిడ్ ఇంజక్షన్లను హిమాచల్‌ప్రదేశ్‌లో ఎవరినుంచి కొనుగోలు చేశారు, ఇప్పటివరకు ఎంత మొత్తంలో విక్రయించారు, ఎన్ని వ్యాయామశాలలకు సరఫరా చేశారు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శరీర నిర్మాణంపై ఆసక్తి ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఇంజక్షన్లను విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వైద్యుల సూచన లేకుండా స్టెరాయిడ్లను వినియోగించడం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన దుష్పరిణామాలు కలిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పానీ.. పానీ.. పానీ..

**గుక్కపెట్టి ఏడుస్తున్న పాకిస్థాన్ ప్రధాని..!**

**ఎస్‌సీఓ సదస్సులో సింధు జలాల అంశాన్ని లేవనెత్తిన షెహబాజ్ షరీఫ్**

**నీటిని రాజకీయ ఆయుధంగా ఉపయోగించొద్దంటూ భారత్‌పై పరోక్ష వ్యాఖ్యలు**

**ఉగ్రవాదం నేపథ్యంలో నిలిచిన సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణకు పాక్ డిమాండ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):

సింధు జలాల అంశంపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ఆయన సింధు నది జలాల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం ఆయుధంగా ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. సింధు నది జలాలు తమ దేశానికి జీవనాధారమని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజల జీవనోపాధి, వ్యవసాయం సింధు జలాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జల వనరులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే ఆయన వ్యాఖ్యలు చేశారు. భారత్--పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న సింధు జలాల వివాదం నేపథ్యంలో పాక్ ప్రధాని వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

ఉగ్రదాడి తర్వాత కీలక నిర్ణయం

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారాయి. అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ చర్యలు తీసుకునే వరకు ఒప్పందానికి సంబంధించిన కార్యకలాపాలను పునరుద్ధరించే ప్రసక్తి లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని తిరిగి అమల్లోకి తీసుకురావాలని పాకిస్థాన్ పదేపదే కోరుతోంది.

1960లో ఒప్పందం

భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో సింధు జలాల ఒప్పందం కుదిరింది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని తూర్పు నదులైన బియాస్, రావి, సట్లెజ్‌పై భారత్‌కు హక్కులు ఉండగా.. పశ్చిమ నదులైన సింధు, చీనాబ్, జీలం జలాలను పాకిస్థాన్ వినియోగానికి కేటాయించారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్ర ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో సింధు జలాల అంశం మరోసారి అంతర్జాతీయ వేదికపై చర్చకు వచ్చింది.



# సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

## పటాన్‌చెరు నియోజకవర్గంలో బాకీ కార్డు ఉద్యమం నిర్వహణకు నిర్ణయం

పటాన్‌చెరు, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ నిరసన కార్యక్రమాలతో పాటు బాకీ కార్డు ఉద్యమాన్ని నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మహిపాల్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన హామీల అమలుకు గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రజల భాగస్వామ్యంతో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**నిరసన కార్యక్రమాల వివరాలు**

సెప్టెంబర్ 2:లి పటాన్‌చెరు మైత్రి మైదానం నుంచి



అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టనున్నారు. ప్రతి గ్రామం, వార్డు, డివిజన్‌లో బాకీ కార్డులను పంపిణీ చేయనున్నారు.

సెప్టెంబర్ 3 పటాన్‌చెరు మైత్రి మైదానంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాల క్యాలెండర్, యువజన ప్రకటనకు సంబంధించిన అంశాలపై ర్యాలీలు నిర్వహించనున్నారు.

సెప్టెంబర్ 4: కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ధర్నా నిర్వహించనున్నారు. కొల్లూరు, తెల్లాపూర్ డివిజన్లకు సంబంధించిన అంశాలను ఇందులో ప్రస్తావించనున్నారు.

సెప్టెంబర్ 5: వ్యవసాయం, రైతు బీమా అంశాలపై గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో రైతు సదస్సు నిర్వహించనున్నారు.

సెప్టెంబర్ 6: తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, బస్తీ దవాఖానాల అంశాలపై



బీహెచ్ఈఎల్ నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు ఆటోల ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఇస్నాపూర్‌లో మహిళలు, వృద్ధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

సెప్టెంబర్ 7: మండల, మున్సిపల్ కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై వినతిపత్రాలు అందజేయనున్నారు.నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, కార్మికులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీశ్‌రావును కలిసిన చిట్కుల్ కాంగ్రెస్ నాయకులు

**రాజకీయ, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చ**

**బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలపై చిట్కుల్‌లో రాజకీయ చర్చ**

పటాన్‌చెరు, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి చిట్కుల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం కోకాపేట్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రాజకీయ పరిణామాలతో పాటు గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో పటాన్‌చెరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.చిట్కుల్ గ్రామ మాజీ వార్డు సభ్యులు వల్లెపు వెంకటేష్, రాజ్‌కుమార్, మురళి యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు మడగుల సంతోష్, మంజలి శ్రీను, వల్లెపు రాయుడు, భీమ, యాది, మాడుగుల వెంకట్



తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.చిట్కుల్ గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, స్థానిక ప్రజల అవసరాలు, పటాన్‌చెరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై నాయకులు చర్చించినట్లు సమాచారం.అనంతరం చిట్కుల్ నాయకులు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కూడా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలు, పంచాయతీ స్థాయి సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా,



చిట్కుల్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందన్న చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. అయితే ఈ విషయంపై నాయకుల నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు తలారి ఆంజనేయులు, బేగరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, గుండారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను

# విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజా సమస్యలపై సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట**

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్**


హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భిక్షమయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు రూ.2,500 ఏమైంది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని భిక్షమయ్య గౌడ్ అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతుబంధు విషయంలో కూడా స్పష్టత లేకుండా రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రైతులకు అవసరమైన సమయంలో రైతుబంధు అందడం లేదని, రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మరోవైపు యూరియా, డీఏపీ కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ఎరువుల కోసం



రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. రైతు కూలీలకు రూ.12,500 హామీ ఎక్కడ? రైతు కూలీలకు రూ.12,500 ఆరు నెలలకోసారి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని భిక్షమయ్య గౌడ్ ప్రశ్నించారు. పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు, బీసీలు, మహిళలు, రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 13 ఏళ్ల పాటు నిరంతరం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భిక్షమయ్య గౌడ్ అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని భిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించాల్సి ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ ఎత్తిపోతల ద్వారా రైతులకు నీటిని అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాళేశ్వరం నీళ్లు ఆలేరు ప్రాంతానికి వస్తే రైతులు లబ్ధి పొందుతారని, అయితే రాజకీయ కారణాలతో ప్రాజెక్టు నీటిని వినియోగించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దేవాదుల కాల్వల ద్వారా కూడా పూర్తి స్థాయిలో నీటిని అందించకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వర్షాలు సకాలంలో లేక, సాగునీరు అందక రైతులు నారుమళ్లు ఎండిపోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంతో పాటు పెండింగ్ సాగునీటి పనులను పూర్తి చేసి ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రోడ్లు, సాగునీరు, రైతుల సమస్యలు, ఎరువుల కొరత తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని భిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు.

# కర్ణాటకకు అక్రమంగా ఇసుక తరలింపు

**అనుమతులు లేకుండా లారీలో ఇసుక తరలిస్తున్నట్లు పోలీసుల గుర్తింపు**



న్యాల్కల్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
తెలంగాణ నుంచి కర్ణాటక రాష్ట్రానికి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులు గుర్తించారు. ఈ ఘటన న్యాల్కల్ మండల పరిధిలోని గంగ్వార్ కూడలి వద్ద మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 1న సుమారు రాత్రి 1.30 గంటల సమయంలో గంగ్వార్ కూడలి వద్ద టీఎస్ 29 టిబి 2246 నంబరు గల లారీలో తెలంగాణ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు వడపోసిన ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించడంతో లారీని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ ఘటనపై హద్నూర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీసు కానిస్టేబుల్ జి. సాయికుమార్ అదే రోజు రాత్రి 2 గంటలకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా ఫైజ్‌దర్గా ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ మౌజాన్ జహంగీర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

# జహీరాబాద్ ఉప రిజిస్ట్రార్‌గా వీవీ గౌడ్ నియామకం

**పదవీ బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్ గౌడ్**



జహీరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
జహీరాబాద్ ఉప రిజిస్ట్రార్‌గా విష్ణువర్ధన్ గౌడ్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.జహీరాబాద్ ఉప రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతకాలంగా తాత్కాలిక బాధ్యతలు నిర్వహించే అధికారులతోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఎట్టకేలకు పూర్తిస్థాయి ఉప రిజిస్ట్రార్‌గా విష్ణువర్ధన్ గౌడ్ నియమితులు కావడంతో కార్యాలయ కార్యకలాపాలకు స్థిరత్వం ఏర్పడనుంది.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో విష్ణువర్ధన్ గౌడ్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. విధులను బాధ్యతాయుతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం పత్రాల రచయితలు కూడా విష్ణువర్ధన్ గౌడ్‌ను సత్కరించారు.

# కేటీఆర్‌కు రాఖీ కట్టిన గుబ్బప్ప సౌమ్య మచ్చేందర్

**రక్షాబంధన్ సందర్భంగా ఆత్మీయంగా కలిసిన నాయకురాలు**



నారాయణఖేడ్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గుబ్బప్ప సౌమ్య మచ్చేందర్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయనకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని గుబ్బప్ప సౌమ్య మచ్చేందర్ ఆకాంక్షించారు.అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను కలిసి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుబ్బప్ప మచ్చేందర్‌తో పాటు జీఎంఆర్ బృందానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలో మాదక ద్రవ్యాలపై అవగాహన

### విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన బ్రహ్మకుమారీస్ యోగా ధ్యాన కేంద్రం



హస్మత్‌పేట్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్): మాదక ద్రవ్యాల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మాదక ద్రవ్య రహిత భారత ఉద్యమంలో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.బ్రహ్మకుమారీస్ యోగా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మల్లారెడ్డి కళాశాల, పాత బోయిన్‌పల్లిలోని సదాశివ పాఠశాల, హస్మత్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.మంగళవారం పాత బోయిన్‌పల్లిలోని శ్రీ చైతన్య పాఠశాల హస్మత్‌పేట్ శాఖలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ యోగా ధ్యాన కేంద్రం పాత బోయిన్‌పల్లి బాధ్యురాలు ఉమా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ యోగా ధ్యాన కేంద్రం సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయంలో ఉద్యోగుల ఆందోళన

### న్యాయమైన హక్కులు, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా



హైదరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్): ఉద్యోగుల న్యాయమైన హక్కులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బాహుబలి గేటు వద్ద ఉద్యోగుల మహాగర్జన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నినాదాలు చేశారు.వేతన సవరణ సంఘం, కరువు భత్యం, పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు, ఉద్యోగుల ఆరోగ్య పథకం, పాత పింఛను విధానం, పదోన్నతుల ప్రక్రియ తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నల్ల జెండాలు, నినాదాల పలకలు ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

### సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



పికెట్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్): సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు మంగళవారం పికెట్‌లోని కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేష్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు. న్యూ క్లబ్ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని సూచించారు. భవిష్యత్తులో క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు నోముల ప్రకాశ్‌రావు, కార్యవర్గ సభ్యులు కిరణ్‌కుమార్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల్లో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.3,000 కోట్లు

### ఆలేరును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 1000 రోజుల్లో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.3,000 కోట్ల భారీ నిధులు తీసుకువచ్చి విద్య, వైద్యం, రోడ్లు, సాగునీరు, తాగునీరు, గృహ నిర్మాణం, విద్యుత్, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి పనులను చేపట్టామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని అన్నారు.విద్యారంగంలో రాంపూర్ లో రూ.210 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మోటకొండూర్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ.180 కోట్లతో యాదాద్రి మెడికల్ కాలేజీ, రూ.110 కోట్లతో యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ పరిధిలో 100 పడకల ఆసుపత్రి, రూ.40 కోట్లతో వేద పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.అత్యవసర వైద్య సహాయం కోసం 9,475 మంది లబ్ధిదారులకు రూ.37.90 కోట్ల సిఎంఆర్ఎఫ్, మరో 498 మందికి రూ.7.47 కోట్ల ఎల్ఓసి లు అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు.రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.374 కోట్లతో హామ్ రోడ్లు, హెచ్ఎండిఎ పరిధిలో రూ.53 కోట్లతో బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, ఆలేరు--కాట్రేపల్లి రోడ్డు విస్తరణకు రూ.36 కోట్లు, అర్.యు.బి లకు రూ.19 కోట్లు, గ్రామీణ రోడ్ల మరమ్మతులకు రూ.30 కోట్లు కేటాయించామని తెలిపారు. మోటకొండూర్ మండల భవనాలకు రూ.8.50 కోట్లు, యాదగిరిగుట్ట ఎస్ఆర్ఓ భవనానికి రూ.1.20 కోట్లు, ఆలేరు కోర్టు భవనానికి రూ.23 కోట్లు మంజూరు చేశామని చెప్పారు.రైతులకు సాగునీరు అందించేందుకు గంధమల్ల ప్రాజెక్ట్‌కు రూ.700 కోట్లు, ఇంటింటికీ తాగునీటి కోసం మిషన్ భగీరథకు రూ.230 కోట్లు కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ 3,619 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 2,150 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. వ్యవసాయ రంగానికి అండగా 32,475 మంది రైతులకు రూ.257.95 కోట్ల రుణమాఫీ అమలు చేశామని తెలిపారు.పేద ప్రజల ఆహార భద్రత కోసం 14,885 నూతన రేషన్ కార్డులు, పాత కార్డుల్లో 27,443 కొత్త యూనిట్లు చేర్చామని, 38,254 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రూ.8.64 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని వివరించారు.నియోజకవర్గంలో డిఎంఎఫ్ నిధులతో రూ.15.26 కోట్ల అభివృద్ధి పనులు, దాతార్‌పల్లిలో రూ.20 కోట్లతో, కొలనుపాకలో రూ.15 కోట్లతో వేర్‌హౌస్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు, చెరువుల పునరుద్ధరణకు రూ.13 కోట్లు కేటాయించామని చెప్పారు. లో-వోల్టేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 8 కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.ప్రజలు అందించిన ఆశీస్సులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని, భవిష్యత్తులోనూ ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా మరింత నిబద్ధతతో పనిచేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు

## శేరిలింగంపల్లిలో సర్వపక్ష సమావేశం

### ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గంలో సర్వపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రాంతీయ కార్యాలయ సమావేశ మందిరంలో శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, ప్రాంతీయ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. సహాయ ఓటర్ల నమోదు అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారాయణ్ అమిత్ మలేంపాటి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఓటర్ల నమోదు, వివరాల్లో మార్పులు, చేర్పులు, చిరునామా మార్పులు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ ప్రతినిధుల ద్వారా సహకరించాలని కోరారు.క్షేత్రస్థాయిలో అందుతున్న దరఖాస్తుల పరిశీలన, వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు సందేహాలు, ఫిర్యాదులను అధికారులు పరిశీలించారు. వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం తక్షణ పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ప్రజాస్వామ్య




వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని నారాయణ్ అమిత్ మలేంపాటి కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు మరిపెడ నుంచి భారీగా తరలిన ఉపాధ్యాయులు

### పాత పింఛను విధానం అమలు చేయాలి..

### వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించాలి

### రెండు వేల మూడు ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం కొనసాగించాలని డిమాండ్

**మహబూబాబాద్, అక్టోబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**

పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఉద్యమబాట పట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మంగళవారం నిర్వహించిన మహాధర్నాకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నుంచి సుమారు 50 మంది ఉపాధ్యాయులు తరలివెళ్లారు.ఉపాధ్యాయ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు కీసర రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్ నేతృత్వంలో ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు బయలుదేరి మహాధర్నాలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, ఉద్యోగ భద్రత, పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతకు




సంబంధించిన ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ మహాధర్నా నిర్వహించినట్లు సంఘం నాయకులు తెలిపారు.పాత పింఛను విధానం ఉపాధ్యాయుల సామాజిక, ఆర్థిక భద్రతకు కీలకమని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నూతన పింఛను విధానం కారణంగా ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేతన సవరణను ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. వేతన సవరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడంతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.రెండు వేల మూడు ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని వర్తింపజేయాలని నాయకులు ప్రత్యేకంగా డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని కోరారు.మరిపెడ మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు మహాధర్నాకు తరలివెళ్లడం ఉపాధ్యాయుల్లో ఉన్న ఐక్యతకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర నాయకత్వం చేపట్టే తదుపరి కార్యాచరణకు మరిపెడ మండలం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.పాత పింఛను విధానం అమలు, వేతన సవరణ సంఘం ప్రకటన, రెండు వేల మూడు ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం వర్తింపు వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం త్వరితగతిన స్పందించాలని ఉపాధ్యాయులు కోరారు. డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు.

## టీజీ పీవోఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజపేట ఎస్సై ఎం.డి తఖియుద్దీన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా రాజాపేట ఎస్సై ఎం.డి తఖియుద్దీన్ ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. మొత్తం 34 మంది సభ్యులు ఎన్నిక కాగా, ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికల అనంతరం జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా సి.హెచ్. యాదగిరి, ఉపాధ్యక్షులు--×గా జి. మన్మథ కుమార్, ఉపాధ్యక్షులు-××గా రాజాపేట ఎస్ఐ ఎం.డి. తఖియుద్దీన్, కార్యదర్శిగా బి. శ్రీశైలం ఎన్నికయ్యారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## సినిమా తరహాలో కారును
# వెంబడించి మేకల దొంగల ముఠా అరెస్ట్

### దొంగల కారును వెంబడించి పట్టుకున్న ఎస్ఐ సతీష్.. కానిస్టేబుల్‌కు గాయం

మహబూబాబాద్, అక్టోబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
అర్ధరాత్రి అనుమానాస్పదంగా వేగంగా వెళ్తున్న కారును పోలీసులు వెంబడించి అడ్డుకుని మేకల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన మరిపెడ మండల పరిధిలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటలకు మరిపెడ రాజీవ్ కేంద్రం వద్ద ఎస్ఐ గండ్రాతి సతీష్, కానిస్టేబుల్ జి. రవితేజ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ముందు, వెనుక నంబరు పలకలకు వస్త్రాలు కట్టిన తెల్లటి కారు అనుమానాస్పదంగా వేగంగా వెళ్లడాన్ని గుర్తించారు. పోలీసులు ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ కారు ఆగకుండా వేగంగా వెళ్లడంతో ఎస్ఐ సతీష్ సిబ్బందితో కలిసి కారును వెంబడించారు. మరిపెడ నుంచి కార్గిల్ కేంద్రం మీదుగా సూర్యాపేట రహదారిలోకి వెళ్లిన కారు తిరిగి మరిపెడ వైపు వచ్చి సూర్యాపేట ప్రధాన రహదారిపైకి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పోలీసు వాహనం సైరన్, శబ్ద సంకేతాలతో ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ కారు ఆగకపోవడంతో ఎస్ఐ సతీష్ చాకచక్యంగా పోలీసు వాహనంతో కారును అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కారు వేగం తగ్గడంతో కానిస్టేబుల్ రవితేజ కిందకు దిగి కారును ఆపేందుకు సంకేతం ఇచ్చారు. అయితే కారు నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా వాహనాన్ని కానిస్టేబుల్ వైపు మళ్లించడంతో పక్కకు తప్పుకునే క్రమంలో ఆయన కుడిచేతికి గాయమైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులు కారును వెంబడిస్తూ తానంచర్ల శివారులో అడ్డుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారును తనిఖీ చేయగా అందులో ఏడు మేకలు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో నిందితులు మేకలు, గొర్రెలను దొంగిలించేందుకు ఈ ప్రాంతంలో తిరుగుతున్నట్లు, ఎల్లారిగూడెంలో ఓ ఇంటి వద్ద మేకలను దొంగిలించినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో భూక్యా జగదీష్, ధరావత్ అశోక్, భూక్యా ప్రసాద్, లావుడియా శ్రీధర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి కారు, మూడు సెల్‌ఫోన్లు, సుమారు రూ.లక్ష విలువైన ఏడు మేకలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వివరాలను మరిపెడ వలయ పోలీసు అధికారి ఎల్. పవన్‌కుమార్ వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శబరీష్, తొర్రూరు ఉప పోలీసు అధికారి కృష్ణకిశోర్ అభినందించారు.



# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### అక్రమ కేసులకు నిరసనగా ఆలేరులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన

హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టారు. లోక్‌సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వాని పట్టణం కోట్వాలీ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ, ఏఐసీసీ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు ఈ ఆందోళన నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడానికి



అక్రమ కేసులను ప్రయోగించడం సరైన పద్ధతి కాదన్నారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బీజేపీ నాయకులు భయపడుతున్నారని, అందుకే ఇలాంటి అక్రమ కేసులతో కాంగ్రెస్ నాయకత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిరీష ఘటన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### ప్రభుత్వం వెంటనే స్పందించాలని సర్పంచ్ కాపుల శారద డిమాండ్

చర్ల, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేశవాపురం పంచాయతీ పరిధిలో ఆదివాసీ యువతి ఉయిక శిరీష మృతికి కారణమైన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని కఠినంగా శిక్షించాలని కేశవాపురం సర్పంచ్ కాపుల శారద డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ కాపుల శారద ఆధ్వర్యంలో యువతీ యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో రహదారిపై కొవ్వొత్తుల ప్రదర్శన




నిర్వహించారు. శిరీషకు న్యాయం చేయాలని, నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపుల శారద మాట్లాడుతూ.. ములకపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఉయిక శిరీషపై హైదరాబాద్‌లో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఘటనకు బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇషాద్ ఖాన్‌ను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల పట్ల వివక్ష చూపకుండా ప్రభుత్వం సమానంగా స్పందించాలని కోరారు. శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కాపుల శారద కోరారు.

# దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### రూ.12 లక్షల ఆర్థిక సాయం, ఇళ్ల స్థలాలు, ఉచిత బస్సు పాస్, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషాపోగు జాన్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషాపోగు జాన్, రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా రామని అశోక్, సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలి**

అంబేద్కర్ అభయహస్తం పథకం కింద అర్హులైన దళిత జర్నలిస్టులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇల్లు లేదా ఇంటి స్థలం



లేని దళిత జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు కూడా తగిన సంక్షేమ ప్రయోజనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

**ఉచిత బస్సు పాస్, ఆరోగ్య కార్డులు ఇవ్వాలి**

విధి నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రయాణించే దళిత జర్నలిస్టులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని నాయకులు కోరారు. దళిత జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**సంఘాన్ని బలోపేతం చేస్తాం**

నూతన జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ మాట్లాడుతూ జిల్లాలోని దళిత జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ వారి హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో సంఘం తరఫున పోరాటాలు చేపడతామని తెలిపారు. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కాషాపోగు జాన్, యాదగిరి కోరారు. ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు రత్నకుమార్‌తో పాటు పలువురు దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు. నూతన జిల్లా కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# హైదరాబాద్‌కు ఉపాధ్యాయుల కదంతొక్కు

### న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మహాధర్నాకు తరలిన డోర్నకల్, కురవి మండలాల ఉపాధ్యాయులు





మహబూబాబాద్, అక్టోబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు డోర్నకల్, కురవి మండలాల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో మంగళవారం తరలివెళ్లారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ బాట పట్టారు. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. చాలాకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు. ఉపాధ్యాయుల హక్కులు, ఉద్యోగ భద్రత, ఆర్థిక ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటేందుకు డోర్నకల్, కురవి మండలాల ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

# 6 గ్యారంటీలు - 420 హామీల" పై నిరసన కార్యక్రమం

### నేడు ఓల్డ్ బోయిన్‌పల్లిలో కార్యక్రమం

### పెద్ద సంఖ్యలో తరలిరావాలని ముద్దం నరసింహా యాదవ్ పిలుపు

ఓల్డ్ బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు, 420 వాగ్దానాల అమలుపై నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. దీంతో పేదలు, మహిళలు, యువత, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న ఉదయం 10.30 గంటలకు ఓల్డ్ బోయిన్‌పల్లిలోని భాగ్యశ్రీ గార్డెన్స్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముద్దం నరసింహా యాదవ్ పిలుపునిచ్చారు.




# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్




మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేష్ మంగళవారం మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేయడం పవిత్రమైన సేవ అని, ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేందర్ యాదవ్, కమిటీ సభ్యులు ఆలయ సంప్రదాయాల ప్రకారం శ్రీగణేష్‌కు స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను తీసుకెళ్లేందుకు యత్నం.. ముగ్గురు అరెస్ట్

**అడ్డుకున్న తల్లిదండ్రులపై దాడి..**

**పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు.**




పటాన్‌చెరు, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
మైనర్ బాలికను బలవంతంగా తీసుకెళ్లి వివాహం చేసుకునేందుకు ప్రయత్నించడంతో పాటు అడ్డుకున్న బాలిక తల్లిదండ్రులపై దాడికి పాల్పడిన ముగ్గురిని పటాన్‌చెరు పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఇంద్రేశం ప్రాంతంలో మైనర్ బాలికను తీసుకెళ్లేందుకు నిందితులు ప్రయత్నించారు. దీనిని బాలిక తల్లిదండ్రులు అడ్డుకోవడంతో వారిపై దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు మహమ్మద్ అలీం పాషా, వడ్డే రాజేష్ అలియాస్ శివరాత్రి రాజేష్, ముద్దం రాజులను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు.నిందితులపై భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లతో పాటు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.మైనర్ బాలికలు, మహిళలపై వేధింపులు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు పోలీసులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవాలనీ చూస్తుంటే.. అడ్డుకున్న బిజెపిపై దాడుల?

**దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ను పట్టించుకునే నాధులే లేరు**

**బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**





హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్ వద్ద రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నిస్తుంటే అడ్డుకున్న పోలీసులు.. అక్కడే ధర్నా చేసిన బీజేపీ పట్టణ నాయకులు, ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రధాన కార్యాలయం అలాగే నల్గొండ బిజెపి అధ్యక్షుని ఇంటి మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ ను పట్టించుకునే నాధుడు లేడు ఎన్నికల హామీలు విఫలమైనాయి. దీని దృష్టి మరలచేందుకు ఈరోజు కాంగ్రెస్ గుండాలు ఇలాంటి భౌతిక దాడులకు తెగబడుతున్నారు ఎట్లాగూ మళ్ళీ గెలిచే అవకాశం లేదు గెలుస్తామని నమ్మకం లేదు అందుకని దోచుకోవాలనీ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారనీ అన్నారు. దీన్ని అడ్డగిస్తున్న బిజెపిపై కడుపు మంటగా ఉండి ఈరోజు ప్రజల దృష్టి మరలచేందుకు ఇలాంటి దాడులను ప్రేరేపిస్తున్నారనీ అన్నారు. బిజెపి గనుక తిరిగి దాడులు చేస్తే కాంగ్రెస్ పార్టీలో ఏ లీడర్ మా ముందు నిలబడలేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యాంసుందర్, బెల్దే అశోక్, బందారం మల్లేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, మహేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, పలుగుల సురేష్, ఉపాధ్యక్షులు ఆలేటి కర్ణ, చిత్తర్ల కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు రంగ సత్యం, రవీందర్ రెడ్డి, లక్ష్మయ్య, నల్ల వాసు, నంగునూరి భాను, శివ, వంశీ, శ్రీశైలం, అజయ్, వినోద్, ఆకుల దేవ, నరేష్, ఉమేష్, శ్యామ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
“ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం” అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad


# పెళ్లి పేరుతో మోసం చేశాడా? జానపద కళాకారుడిపై కేసు

**సహజీవనం తర్వాత పెళ్లికి నిరాకరించాడని సహ కళాకారిణి ఫిర్యాదు**

**లైంగిక వేధింపులు, మోసం, బెదిరింపుల ఆరోపణలు**

**కేసు నమోదు.. ఈశ్వర్ సాయి కోసం పోలీసుల గాలింపు**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
తెలంగాణ జానపద పాటలు, నృత్య కార్యక్రమాలతో గుర్తింపు పొందిన కళాకారుడు ఈశ్వర్ సాయి వివాదంలో చిక్కుకున్నారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా ఉపయోగించుకున్నారని, అనంతరం పెళ్లికి నిరాకరించడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనతో కలిసి పనిచేసే కళాకారిణి మాధురి రాథోడ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు.మాధురి రాథోడ్ ఫిర్యాదు ప్రకారం.. జానపద పాటల చిత్రీకరణలు, సామాజిక మాధ్యమాల్లో నృత్య వీడియోలు చేసే సమయంలో ఈశ్వర్ సాయితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పరిచయం సాన్నిహిత్యంగా మారిందని ఆమె పేర్కొన్నారు. తనను పెళ్లి చేసుకుంటానని ఈశ్వర్ సాయి నమ్మించడంతో అతడితో సహజీవనం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.కొంతకాలం తర్వాత పెళ్లి గురించి అడిగినప్పుడు ఈశ్వర్ సాయి తప్పించుకునేవారని, చివరకు పెళ్లి చేసుకునేది లేదని చెప్పడంతో పాటు ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారని మాధురి ఆరోపించారు. దీంతో నార్సింగి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

కేసు నమోదు

మాధురి రాథోడ్ ఫిర్యాదు ఆధారంగా నార్సింగి పోలీసులు ఈశ్వర్ సాయిపై లైంగిక వేధింపులు, మోసం, బెదిరింపులకు సంబంధించిన కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసుల విచారణ ప్రారంభమైన విషయం తెలుసుకున్న ఈశ్వర్ సాయి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా వెళ్లినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆయన ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు తెలిసింది.



గతంలోనూ వివాదం

కొద్దిరోజుల క్రితం వేములవాడలోని ఓ భవనంలో ఈశ్వర్ సాయి, మాధురి రాథోడ్ కలిసి ఉన్న సమయంలో ఈశ్వర్ సాయి భార్య శరణ్య అక్కడికి వచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. తనపై దాడి చేసి దూషించారని ఆరోపిస్తూ మాధురి రాథోడ్ వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం నార్సింగి పోలీసులు ఈశ్వర్ సాయి కోసం గాలిస్తూ, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఆరోపణలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# పాక్‌లో 100 ఏళ్ల హిందూ ఆలయం నేలమట్టం.. మదర్సా కోసం ఆలయ భూమి కబ్జా

**వర్షాల వల్ల కూలిందన్న పాక్ అధికారులు..**

**కుట్రపూరిత కూల్చివేతేనంటున్న స్థానికులు**

**ఘటనపై నిష్పాక్షిక విచారణ, ఆలయ పునర్నిర్మాణానికి మైనారిటీ సంఘాల డిమాండ్**

హైదరాబాద్ పల్స్ న్యూస్,లాహోర్, సెప్టెంబర్ 01:
పాకిస్థాన్‌లో శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన హిందూ ఆలయం నేలమట్టమైన ఘటన వివాదాస్పదంగా మారింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని నారోవాల్ జిల్లాలో ఉన్న ప్రాచీన ఆలయం ఆగస్టు 21న కూల్చివేయబడిందని స్థానిక హిందూ నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అయితే భారీ వర్షాల కారణంగానే పాత భవనం కూలిపోయిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నట్లు సమాచారం.లాహోర్‌కు సుమారు 130 కిలోమీటర్ల దూరంలోని సిరాజ్ గ్రామంలో ఈ ఆలయం ఉన్నట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. ఆలయానికి 100 నుంచి 125 ఏళ్ల చరిత్ర ఉందని, సుమారు వెయ్యి చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆలయాన్ని కావాలనే కూల్చివేశారని ఆరోపిస్తున్న స్థానికులు.. అనంతరం ప్రాంగణంలోని ఇటుకలు, నిర్మాణ సామగ్రిని కూడా తరలించినట్లు చెబుతున్నారు.

మదర్సా విస్తరణ కోసమేనా?

ఆలయానికి సమీపంలోని భూమిని గతంలో మదర్సా కోసం ఎవాక్యూ ట్రస్ట్ ప్రాపర్టీ బోర్డు లీజుకు ఇచ్చినట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు. లీజు నిబంధనలు ఉల్లంఘించడంతో పాటు అద్దె చెల్లించకపోవడంతో ఆ లీజును అధికారులు రద్దు చేసినప్పటికీ ఆక్రమణదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదని ఆరోపించారు.క్రమంగా ఆలయానికి సంబంధించిన గదులు, భూమిని కూడా ఆక్రమించి చివరకు ఆలయ నిర్మాణాన్ని తొలగించి ఆ స్థలాన్ని మదర్సా పరిధిలో కలిపేందుకు ప్రయత్నించారని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను అధికారిక దర్యాప్తు ద్వారా నిర్ధారించాల్సి ఉంది.

అధికారులపై విమర్శలు

ఆలయానికి రక్షణ కల్పించాలంటూ స్థానిక మైనారిటీ ప్రతినిధులు కోరినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఆలయం కూలిపోవడానికి భారీ వర్షాలే కారణమని ఎవాక్యూ ట్రస్ట్ ప్రాపర్టీ బోర్డు అధికారులు చెబుతున్నట్లు సమాచారం. తమ రికార్డుల్లో ఆ ఆలయానికి సంబంధించిన వివరాలు లేవని అధికారులు పేర్కొన్నట్లు స్థానిక కథనాలు చెబుతున్నాయి.అయితే ఆక్రమణలకు సంబంధించి గతంలోనే అధికారులకు సమాచారం అందినప్పటికీ చర్యలు తీసుకోలేదని స్థానిక మైనారిటీ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.




భద్రతపై ఆందోళన

ఆలయం ధ్వంసమైన నేపథ్యంలో స్థానిక హిందువుల్లో భయాందోళనలు నెలకొన్నట్లు మైనారిటీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ధ్వంసమైన చారిత్రక ఆలయాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో పునర్నిర్మించాలని కోరుతున్నారు.

# భువనగిరిలో భగ్గుమన్న రాజకీయ వేడి!

**బీజేపీ-కాంగ్రెస్ శ్రేణుల బాహాబాహీ..ం పరస్పరం రాళ్లదాడి**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి బీజేపీ యత్నం.. పోలీసుల లాఠీచార్జ్**

**ఉద్రిక్తత నడుమ భారీ బందోబస్తు.. 14 మంది బీజేపీ కార్యకర్తలపై కేసులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం రాజకీయ ఉద్రిక్తత తీవ్ర స్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో కొద్దిసేపు పరిస్థితి రణరంగాన్ని తలపించింది.నల్గొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు భువనగిరిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీలపై నల్లరంగు పూయడంతో




పాటు పూలకుండీలు, అద్దాలు ధ్వంసం చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.దీనికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భువనగిరి బైపాస్ రోడ్డులోని బీజేపీ కార్యాలయం వైపు ధర్నాకు తరలివచ్చారు. ఇరువర్గాలు ఎదురెదురుగా రావడంతో వాగ్వాదం తీవ్రతరమై బాహాబాహీకి దారితీసింది. పోలీసులు లాఠీచార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.అయినప్పటికీ పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాలేదు. ఇరువర్గాలు రోడ్డుపై ఎదురెదురుగా బైఠాయించి నిరసనలు కొనసాగించాయి. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, భువనగిరి డీఎస్పీ రవీందర్ అక్కడికి చేరుకుని ఇరుపార్టీల శ్రేణులను సముదాయించారు.ఈ సమయంలో ఇరువర్గాల కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. దీంతో పోలీసులు మరోసారి లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. అనంతరం బీజేపీ కార్యకర్తలను పార్టీ కార్యాలయంలోకి పంపించారు. రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ కార్యకర్తలను కూడా అక్కడి నుంచి తరలించారు.ఘటనను కాంగ్రెస్ నాయకులు ఖండిస్తూ రోడ్డుపై బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి యత్నించారనే ఆరోపణలపై 14 మంది బీజేపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు భువనగిరి పట్టణ పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపె దాడి చేసిన బీజేపీ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి

**అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ దాడులు**

**మున్సిపల్ ఛైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,**

**టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన బీజేపీ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ...ప్రజాసేవలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ గుండాలు దాడికి పాల్పడడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి గుండాగిరికి, దౌర్జన్యాలకు తావులేదని, బీజేపీ నాయకులు కావాలనే భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. బీజేపీ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇలాంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు.టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ... భువనగిరిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం సిగ్గుచేటని, ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక దొడ్డిదారిన దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఖబర్దార్ బీజేపీ గుండాల్లారా ఇలాంటి దాడులు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పోలీసు శాఖ వెంటనే



నిందితులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలాయ చైర్మన్ అవైస్ చిస్తీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కదుగు సోమయ్య, కూర శివకుమార్, కటిక శీను, మరియు పోత్నాక్ సన్నీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, సభ్యులు నజీర్ బాయ్, ఆవుశెట్టి పాండు, కాకునూరి మహేందర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నివీరులే టార్గెట్.. పాక్ హనీట్రాప్ వల.!

**మహిళల పేర్లతో నకిలీ ఖాతాలు.. యువ సైనికులతో పరిచయాలు పెంచుతున్న నెట్‌వర్క్**


**నమ్మకం కుదిరిన తర్వాత సైనిక సమాచారంపై ఆరా.. అప్రమత్తమైన నిఘా వర్గాలు**

**సామాజిక మాధ్యమాల వినియోగంపై అగ్నివీరులకు కీలక హెచ్చరిక**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**
భారత సైన్యంలో కొత్తగా చేరిన కొందరు అగ్నివీరులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్‌కు చెందిన హనీట్రాప్ నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే యువ సైనికులను మహిళల పేర్లు, ఫొటోలతో రూపొందించిన నకిలీ ఖాతాల ద్వారా ఆకర్షించి, అనంతరం సున్నితమైన సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ముందుగా సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం పెంచుకుని వ్యక్తిగత విషయాలపై సంభాషణలు కొనసాగించడం, సాన్నిహిత్యం పెరిగిన తర్వాత సైనిక విధులకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నించడం ఈ నెట్‌వర్క్‌ల పద్ధతిగా నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. కొంతమంది యువ సైనికులు ఇలాంటి వలలో చిక్కుకున్నట్లు సమాచారం. సైనిక స్థావరాల ప్రాంతాలు, సిబ్బంది కదలికలు, విధులకు సంబంధించిన ఇతర వివరాలను పంచుకున్నారా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.

**నకిలీ ఖాతాలపై నిఘా**
సైనికులకు సంబంధించిన సున్నితమైన సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉండటంతో భద్రతా సంస్థలు అప్రమత్తమైనట్లు సమాచారం. అగ్నివీరులు ఉపయోగిస్తున్న సామాజిక మాధ్యమ ఖాతాలు, అనుమానాస్పద పరిచయాలు, ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గుర్తుతెలియని వ్యక్తులతో సామాజిక మాధ్యమాల్లో సాన్నిహిత్యం పెంచుకోవడం, సైనిక విధులకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడం, సైనిక ప్రాంతాలు లేదా కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ఉంచడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నట్లు సమాచారం.

**లోతుగా దర్యాప్తు**
అగ్నివీరులను లక్ష్యంగా చేసుకున్నట్లు భావిస్తున్న ఈ హనీట్రాప్ వ్యవహారంపై నిఘా సంస్థలు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనుమానాస్పద ఖాతాల వెనుక ఉన్న వ్యక్తులు, వాటికి సంబంధించిన నెట్‌వర్క్‌లను గుర్తించడంతో పాటు ఇప్పటికే ఏదైనా సున్నితమైన సమాచారం బయటకు వెళ్లిందా అనే అంశంపైనా అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. సైనికులు సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా ఉపయోగించాల్సిన అవసరాన్ని ఈ పరిణామం మరోసారి స్పష్టం చేస్తోంది.



# కాంగ్రెస్‌కు తగ్గిన ఆదరణ..బీఆర్ఎస్‌కు పెరిగిన మద్దతు.!

**చాణక్య స్ట్రాటెజీస్ సర్వేలో ఆసక్తికర అంశాలు..**

**23 శాతం యువ ఓటర్లపై పార్టీల దృష్టి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వెయ్యి రోజుల పాలన పూర్తయిన నేపథ్యంలో చాణక్య స్ట్రాటెజీస్ నిర్వహించినట్లు పేర్కొన్న సర్వే రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు తెరతీసింది. 2023 శాసనసభ ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు మద్దతు తగ్గగా, బీఆర్ఎస్‌కు మద్దతు పెరిగినట్లు సర్వే అంచనా వేసింది. బీజేపీ ఓటు శాతంలో మాత్రం పెద్దగా మార్పు లేదని పేర్కొంది. సర్వే ప్రకారం కాంగ్రెస్‌కు 37.1 శాతం, బీఆర్ఎస్‌కు 40.7 శాతం, బీజేపీకి 14.1 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడైంది. మరో 8.1 శాతం మంది ఏ పార్టీ వైపూ మొగ్గు చూపలేదని తెలిపింది.

కాంగ్రెస్‌కు 2.3 శాతం తగ్గుదల
2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.4 శాతం ఓట్లు రాగా, తాజా సర్వేలో అది 37.1 శాతానికి తగ్గినట్లు నివేదిక పేర్కొంది. అంటే 2.3 శాతం తగ్గుదల నమోదైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం, స్థానిక సంస్థల పాలనలో ఆశించిన మార్పులు లేకపోవడం వంటి అంశాలు ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు ప్రజలు అభిప్రాయపడినట్లు సర్వే పేర్కొంది.

బీఆర్ఎస్‌కు 3.4 శాతం పెరుగుదల
2023లో బీఆర్ఎస్‌కు 37.3 శాతం ఓట్లు రాగా, తాజా సర్వేలో 40.7 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడైంది. అంటే 3.4 శాతం పెరుగుదల నమోదైంది. కాంగ్రెస్‌పై పెరుగుతున్న వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉన్నప్పటికీ, ఆ పార్టీ క్షేత్రస్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సర్వే సూచించింది. నియోజకవర్గాల వారీగా నాయకత్వ మార్పులు, కార్యకర్తల పునర్నిర్మాణం చేపట్టడంతో పాటు కేసీఆర్ ప్రజల్లోకి విస్తృతంగా రావాలని సూచించినట్లు నివేదిక పేర్కొంది.

23 శాతం యువ ఓటర్లు కీలకం
18--29 ఏళ్ల మధ్య వయసున్న యువ ఓటర్లు రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 22.97 శాతం ఉన్నట్లు సర్వే తెలిపింది. ఈ వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి ఎక్కువగా ఉన్నప్పటికీ, యువత ప్రస్తుతం ఏ ఒక్క పార్టీ వైపూ పూర్తిస్థాయిలో మొగ్గు చూపడం లేదని పేర్కొంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో యువ ఓటర్ల వైఖరి కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**కేసీఆర్ పాలనకు 51 శాతం మద్దతు**
సర్వేలో పాల్గొన్న వారిలో 51 శాతం మంది గత కేసీఆర్ పాలన బాగుందని అభిప్రాయపడినట్లు నివేదిక పేర్కొంది. అయితే ఈ మద్దతును ఎన్నికల విజయంగా మార్చుకోవాలంటే బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది.

బీజేపీకి స్వల్ప మార్పు
2023 ఎన్నికల్లో బీజేపీకి 13.9 శాతం ఓట్లు రాగా, తాజా సర్వేలో 14.1 శాతం మద్దతు ఉన్నట్లు పేర్కొంది. అంటే కేవలం 0.2 శాతం మాత్రమే పెరిగింది. యువ ఓటర్లను ఆకట్టుకునే రాష్ట్రస్థాయి నాయకత్వం లేకపోవడం పార్టీకి ప్రతికూలంగా మారుతోందని సర్వే అభిప్రాయపడింది.

హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు అనుకూలత?
హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు పేర్కొన్న సర్వే, మేడ్చల్-మల్కాజిగిరి, సైబరాబాద్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ బలపడుతున్నట్లు అంచనా వేసింది. శేరిలింగంపల్లి, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లోనూ బీఆర్ఎస్‌కు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

తుది తీర్పు కాదు.. రాజకీయ సంకేతం
మొత్తంగా కాంగ్రెస్‌పై అసంతృప్తి పెరుగుతున్నట్లు, బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటున్నట్లు సర్వే సూచిస్తోంది. అయితే 2028 శాసనసభ ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో ప్రస్తుత సర్వే ఫలితాలను తుది ఎన్నికల తీర్పుగా చూడలేం. రానున్న కాలంలో ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు, ముఖ్యంగా యువ ఓటర్ల నిర్ణయం రాష్ట్ర రాజకీయాల దిశను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సర్వే గణాంకాలు: కాంగ్రెస్ 37.1% । బీఆర్ఎస్ 40.7% । బీజేపీ 14.1% । ఇతరులు/ఎటూ మొగ్గు లేదు 8.1%.

# యూనియన్ బ్యాంక్ అధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి మహిళలకు ఉచిత శిక్షణ

హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, తెలంగాణ బ్యూరో : సిద్దిపేట యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఇటిఐ) ఆధ్వర్యంలో 31 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడి, డిఆర్డిఎ, సిహెచ్. రమేశ్ మరియు అడిషనల్ ఏడీపీ సుధీర్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడటంతో పాటు, తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం, బ్యాంకులు మరియు శిక్షణ సంస్థలు అందిస్తున్న వివిధ పథకాలు, రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని శిక్షణ అనంతరం చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించాలని వారు సూచించారు. ముఖ్యంగా మహిళలు శిక్షణ పొందిన నైపుణ్యాలను ఇంటి నుంచే వినియోగించుకొని ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణార్థులకు నైపుణ్యాభివృద్ధితో పాటు వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, బ్యాంకింగ్, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం కూడా




అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మరింత పెంచే లక్ష్యంతో త్వరలో మగ్గం వర్క్, పాడి పశువుల పెంపకం, పుట్టగొడుగుల తయారీ వంటి వివిధ ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న యువత, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా అభ్యర్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారు స్వయంగా ఉపాధి కల్పించుకునే స్థాయికి చేరుకోవడమే ఆరేసి ప్రధాన లక్ష్యమని సంస్థ డైరెక్టర్ శ్రీ గేము నాయక్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ సిబ్బంది నజీమ్, నాగ రాజు, స్వప్న, ప్రశాంత్ శిక్షణార్థులు, సంబంధిత అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియాలో పేదరికం లెక్కలు ఇవి.. మరి ఆ ఫ్రీ రేషన్ బియ్యం ఎవరి పాలవుతోంది?

**దేశంలో పేదరికం ఎక్కడ ఎక్కువ? తెలంగాణలో పరిస్థితి ఇదీ!**

**నీతి ఆయోగ్ గణాంకాల్లో రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసాలు..**

**తెలుగు రాష్ట్రాల్లో 6 శాతం లోపే**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 (హైదరాబాద్ పల్స్ న్యూస్):
దేశంలో పేదరికం ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది? ఏ రాష్ట్రాలు మెరుగైన స్థితిలో ఉన్నాయి? తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాలపై నీతి ఆయోగ్ బహుముఖ పేదరిక సూచీకి సంబంధించిన గణాంకాలు ఆసక్తికర వివరాలను వెల్లడిస్తున్నాయి. 2019--21 కాలానికి సంబంధించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే--5 గణాంకాల ఆధారంగా రూపొందించిన బహుముఖ పేదరిక సూచీ ప్రకారం దేశవ్యాప్తంగా పేదరికం సగటు 14.96 శాతంగా ఉన్నట్లు పేర్కొనబడింది.

బీహార్‌లో అత్యధికం
రాష్ట్రాల వారీగా చూస్తే బీహార్‌లో పేదరికం అత్యధికంగా 33.76 శాతంగా నమోదైంది. జార్ఖండ్‌లో 28.81 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 22.93 శాతం, మధ్యప్రదేశ్‌లో 20.63 శాతం ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే కొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో పేదరిక సూచీ ఎక్కువగా ఉండటం గమనార్హం.

కేరళలో అత్యల్పం
కేరళలో పేదరికం కేవలం 0.55 శాతంగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గోవాలో 0.84 శాతం, సిక్కింలో 2.6 శాతం, పంజాబ్‌లో 4.75 శాతం నమోదైంది. ఈ గణాంకాలు రాష్ట్రాల మధ్య జీవన ప్రమాణాలు, ఆరోగ్యం, విద్య, గృహ వసతులు, ప్రాథమిక సేవలకు సంబంధించిన వ్యత్యాసాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి
తెలంగాణలో బహుముఖ పేదరికం 5.88 శాతంగా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 6.06 శాతంగా నమోదైనట్లు పేర్కొనబడింది. జాతీయ సగటు 14.96 శాతంతో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సూచీ తక్కువగా ఉంది. అయితే పేదరిక సూచీలో నమోదైన శాతాన్ని నేరుగా రేషన్ కార్డుల అర్హత శాతంగా పరిగణించలేమని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆహార భద్రత పథకాలకు అర్హత నిర్ణయించేందుకు ప్రత్యేక నిబంధనలు, కుటుంబ ఆదాయం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట అవసరం

# ఏఐకెఎంఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**కొలనుపాక లో మహాసభల పోస్టర్ ల ఆవిష్కరణ**

**ఏఐకెఎంఎస్ జిల్లా గౌరవధ్యక్షులు మామిడాల సోమయ్య**

హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలు సెప్టెంబర్ 8,9 తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ సభలలో రాష్ట్ర వ్యాపితంగా రైతు.కూలీ ప్రతినిధులు హాజరవుతారని, కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను లోతుగా చర్చించి, ఇప్పటి వరకు ఏఐకెఎంఎస్ నిర్వహించిన రైతాంగ ఉద్యమాలను సమీక్షించుకుని, భవిషత్ రైతాంగ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం, ఐక్య రైతాంగ ఉద్యమాలను బలోపేతం గురించి, పాలకులు ముఖ్యంగా కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక, బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన, దేశ రైతాంగ, వ్యవసాయ వ్యతిరేక విధానాలపై తీగిన కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని, ఈ మహాసభలకు జిల్లాలోని రైతు కూలీలు, ప్రజలు, ప్రజా స్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా గౌరవధ్యక్షులు మామిడాల సోమయ్య కోరారు. కొలనుపాక లో మహాసభల పోస్టర్ లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, కొలనుపాక మాజీ ఎంపిటిసి నమిలె ఐలయ్య, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్, ప్రజా సంఘాల నాయకులు తలారి వెంకటేష్, మామిడాల ప్రవీణ్, కోలా సోమయ్య, మామిడాల మహేష్, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

